GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం
మెయిన్

సంపుటి : 7 | సంచిక : 263 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 22-03-2025 | పేజీలు : 3

## అకస్మాత్తుగా రాళ్ల వాన

### ధాన్యం తడిసి రైతులు ఆవేదన

**టీ మీడియా ,మార్చి 21 , హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలులతో కురుస్తున్న వానకు మామిడికాయలు రాలిపడ్డాయి. మెదక్ పట్టణం జంబికుంట వీధిలో ఓ ఇంటిపై పిడుగుపాటు పడటంతో సిద్ధయ్య అనే వ్యక్తి ఇంట్లో సామగ్రి ధ్వంసం అయింది. మనుషులు ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పింది.పలుచోట్ల వడగళ్ల వాన : నిజామాబాద్ జిల్లాలో పలుచోట్ల వర్షం పడింది. ధర్పల్లి, ఇందల్వాయి మండలాల్లో వర్షం కురిసింది. ధర్పల్లి మండలం వాడి గ్రామంలో వడగళ్ల వాన పడింది. దీంతో వరి ధాన్యం నేలరాలాయి. వడగళ్లవానకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.

**గంటసేపు కురిసిన ఏకధాటి వర్షం :**

జగిత్యాల జిల్లాలో భారీ వర్షం కురిసింది. అక్కడక్కడ రాళ్ల వర్షం కురుసింది. రాళ్ల వానతో అక్కడక్కడ మామిడి కాయలు రాలిపోయాయి. కరీంనగర్ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గంటసేపు కురిసిన ఏకధాటి వర్షంతో పలు చోట్ల నష్టం వాటిల్లింది. చొప్పదండి వ్యవసాయ మార్కెట్లో నిలువ చేసిన రైతుల మొక్కజొన్న ధాన్యం కొట్టుకుపోయింది. భారీ వర్షానికి ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందారు. రామడుగు, గంగాధర మండలాల్లోనూ భారీ వర్షం కురిసింది.

# డ్రగ్స్ విక్రయిస్తున్న విద్యార్థులు

## నిందితుల కదలికలపై నిఘా





### ఇతర రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి అమ్మకం




**టీ మీడియా ,మార్చి 21 , హైదరాబాద్ బ్యూరో :**

మత్తు పదార్థాల రవాణా ఒకప్పుడు పాత నేరస్థులు, డ్రగ్స్ వ్యసనపరులు, డబ్బు కోసం అడ్డదారులు తొక్కేవారు, జులాయిలకే పరిమితమైన అంశం. ఇప్పుడీ మత్తు దందా తరగతి గదులను తాకుతోంది. విద్యార్థులే మత్తు పదార్థాల ఏజెంట్లుగా విద్యాసంస్థలకు గంజాయి అందుతోంది. డ్రగ్స్, గంజాయి, జల్సాలకు అలవాటుపడ్డ కొందరు విద్యార్థులు డబ్బు కోసం విక్రేతలుగా మారుతున్నారు. తోటి విద్యార్థులకు అలవాటు చేసి మత్తుకూపంలోకి లాగుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఖరీదైన సింథటిక్ డ్రగ్స్ తీసుకొచ్చి అమ్ముతున్నారు. విహారయాత్రల మాటున ద్విచక్రవాహనాల మీద వెళ్లి తిరిగొచ్చే సమయంలో గంజాయిని తీసుకొస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.కొన్ని నెలలుగా కళాశాలల విద్యార్థులే మత్తు పదార్థాలు విక్రయిస్తూ పోలీసులకు చిక్కుతుండడం ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో తరచూ విద్యార్థులు పట్టుబడుతున్నారు. తాజాగా ఘట్‌కేసర్‌లోని ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి ఆబ్కారీ ఎస్‌టీఎఫ్ అధికారులకు చిక్కాడు. బీటెక్ రెండో ఏడాది చదువుతున్న నిందితుడు బీదర్‌కు వెళ్లి గంజాయి కొనుగోలు చేస్తున్నాడు. హైదరాబాద్‌కు తీసుకొచ్చి కళాశాలల విద్యార్థులకు విక్రయిస్తున్నాడు. డబ్బు కోసం ఈ పనిచేస్తున్నట్లు నిందితుడు చెప్పడంతో పోలీసులు షాకయ్యారు.ఘట్‌కేసర్‌లో ఇద్దరు విద్యార్థులు అరెస్ట్ : ఇటీవల మేడ్చల్ అబ్కారీ అధికారులు గంజాయి తరలిస్తున్న ముగ్గురు విద్యార్థులను అరెస్టు చేశారు. నిందితులు జొమాటో బ్యాగులో 8.6 కిలోల గంజాయి తీసుకెళ్తున్నారు. ఏపీలోని సీలేరుకు వెళ్లి 40 కిలోల గంజాయి తీసుకొచ్చినట్లు నిందితులు అంగీకరించారు. మరో ఘటనలో ఘట్‌కేసర్‌లో గతేడాది ఇద్దరు విద్యార్థుల్ని పోలీసులు అరెస్టు చేశారు. బీటెక్ చదువుతూ జల్సాలకు అలవాటుపడ్డ వీరు గంజాయి కొనుగోలు చేసి తెలిసిన వారికి అమ్ముతున్నట్లు చెప్పారు. వీరి నుంచి 1.08 కిలోల సరకు స్వాధీనం చేసుకున్నారు.

**ఎక్కువ ధరకు అమ్మకాలు**

ఈ నేపథ్యంలో గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటుపడ్డ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి నగరానికి తీసుకురావడం కలవర పెడుతోంది. ఈ విక్రయాలతో భారీగా కమీషన్ రావడం దందాలోకి దిగడానికి ఒక కారణమవుతోంది. ఉదాహరణకు ఏవోబీ సరిహద్దులో కిలో గంజాయి రూ.3వేలకు విక్రయిస్తే హైదరాబాద్‌లో రూ.50 వేల వరకూ ఉంటోంది. గోవాలో కొకైన్ గ్రాము రూ.2 వేలుంటే నగరంలో రూ.10 వేలకు విక్రయిస్తుంటారు.డబ్బుకు ఆశపడుతున్న కొందరు ఇంజినీరింగ్ కాలేజీల విద్యార్థులు విశాఖ, అరకు తదితర పర్యాటక ప్రాంతాలకు ద్విచక్రవాహనాల మీద వెళ్తున్నారు. తిరిగొచ్చేటప్పుడు తమకున్న పరిచయాలతో స్థానిక ఏజెంట్ల ద్వారా కిలోల పరిమాణంలో గంజాయి కొనుగోలు చేసి నగరానికి తీసుకొస్తున్నారు. నగరానికి వచ్చే ద్విచక్రవాహనాల మీద నిఘా తక్కువ ఉండడం, ఒకవేళ తనిఖీలు ఉన్నా దూరం నుంచే గుర్తించి సరుకు విసిరేసి తప్పించుకుంటున్నారు. కొందరు ముందు ఒక వాహనాన్ని పంపించి తనిఖీలు లేవనుకుని నిర్ధారించుకుని నగరానికి తీసుకొస్తున్నారు.

**తనిఖీలు పెంచడంతో**

గతంలో ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని అటవీ ప్రాంతాల్లో సాగయ్యే గంజాయి బెంగళూరు, ముంబయి, గోవా తదితర ప్రాంతాల నుంచి సింథటిక్ డ్రగ్స్ పెడ్లర్లు, ఏజెంట్ల ద్వారా నగరానికి వచ్చేవి. స్థానిక దళారీల ద్వారా ఇవి విద్యార్థుల వరకూ చేరేవి. కొంతకాలంగా నిఘా ఎక్కువకావడం, సరిహద్దులు, నగర శివార్లలో తనిఖీలు పెంచడంతో పెడ్లర్ల రాకపోకలు తగ్గిపోయి కృత్రిమ కొరత ఏర్పడుతోంది. మత్తుకు అలవాటుపడ్డ విద్యార్థులు తమకున్న పరిచయాలతో నేరుగా ఏవోబీ సరిహద్దుల్లోని గంజాయి విక్రేతల్ని సంప్రదించి ద్విచక్రవాహనాల మీద వెళ్లి తీసుకొస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.

**నిందితుల కదలికలపై నిఘా**

కళాశాలలకు మత్తు దందా విస్తరిస్తున్న నేపథ్యంలో తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యాసంస్థల దగ్గర మత్తు పదార్థాల వినియోగం ఎక్కువగా ఉన్నట్లు తేలితే వాటిని హాట్‌స్పాట్లుగా గుర్తిస్తున్నారు. నగర శివార్లలో దాదాపు 40 ప్రాంతాల్లో వినియోగం ఉన్నట్లు వారు గుర్తించి నిరంతరం నిఘా ఉంచుతున్నారు. డ్రగ్స్, గంజాయి వినియోగం, విక్రయిస్తూ పట్టుబడితే కేవలం కేసులతోనే సరిపెట్టకుండా నిందితుల కదిలికల మీదా నిఘా ఉంచుతున్నారు.మత్తు పదార్థాలు వినియోగించే వారి డేటా సేకరించి సస్పెక్ట్, హిస్టరీ షీట్లు తెరుస్తున్నారు. నిందితులు ఎవరితో మాట్లాడుతున్నారు? ఎక్కడెకి వెళ్తున్నారో సాంకేతికంగా నిఘా ఉంచుతున్నారు. ఏ మాత్రం అనుమానం కలిగినా తనిఖీలు, మూత్ర నమూనాలతో గుట్టు కనిపెడుతున్నారు. విద్యార్థులతో కలిసి కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను టీజీ న్యాబ్ ఏర్పాటు చేయిస్తోంది.

## బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు

### కర్ణాటక అసెంబ్లీలో 'హనీ ట్రాప్' ఇష్యూ అధ్యక్ష పీఠాన్ని కించపరిచినందుకేనని వెల్లడి!



**టీ మీడియా ,మార్చి 21 ,బెంగళూరు :**

కర్ణాటకలో 18 మంది ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు పడింది. ఆరు నెలల పాటు వారిపై సస్పెన్షన్ విధిస్తూ తీర్మానం చేశారు. సభా కార్యక్రమాలను అడ్డుకున్నందుకు, అధ్యక్ష స్థానాన్ని కించపరిచినందుకే వారిని సస్పెండ్ చేసినట్లు స్పీకర్ తెలిపారు.

**ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదు!**

మంత్రులు సహా అనేక మంది 'హనీ ట్రాప్'లో ఇరుక్కుపోవడం కర్ణాటక రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ విషయాన్ని నేడు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ నేతలు లేవనెత్తడంతో గందరగోళం నెలకొంది. సీబీఐ దర్యాప్తు

మిగతా 3లో..

**టీ మీడియా, మార్చి 21 , అమరావతిబ్యూరో :** వైద్యుల సిఫార్సు లేకుండా మందులు విక్రయాలు చేస్తున్న ఔషధ దుకాణాలపై ఈగిల్ విభాగం, డ్రగ్ కంట్రోల్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఔషధ దుకాణాలపై ఆపరేషన్ గరుడలో భాగంగా 100 బృందాలతో ఆకస్మిక దాడులు చేశారు. డీజీపీ ఆదేశాల మేరకు మెడికల్ షాపులు, ఏజెన్సీల్లో ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసుల సంయుక్త తనిఖీలు చేపట్టారు.మత్తును కలిగించే ఔషధాల విక్రయాలపై ఈగిల్ విభాగ పోలీసులు నిఘా పెట్టారు. ఆత్మకూరులోనూ తనిఖీలు చేశారు. మెడికల్ షాపుల్లో నిషేధిత మత్తు పదార్థాలు ఎమైనా ఉన్నాయా? మత్తు పదార్థాల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన రికార్డులను అధికారులు పరిశీలించారు. మత్తు పదార్థాల అక్రమ అమ్మకాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సీఐ నరసింహారావు, డ్రగ్స్ కంట్రోల్ ఏడి వీరకుమార్?లు వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న తనిఖీలు పూర్తి అయిన అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.వైద్యుల సిఫార్సు లేకుండా మందులు విక్రయాలు చేస్తున్న ఔషధ దుకాణాలపై విజిలెన్సు

# 'ఆపరేషన్ గరుడ'

### మెడికల్ షాపులు, ఏజెన్సీల్లో ఆకస్మిక తనిఖీలు



వైద్యుల చీటీ లేకుండా సైకోట్రోఫిక్ డ్రగ్స్?ను విక్రయిస్తున్న మందులషాపుల్లో అధికారులు సంయుక్తంగా దాడులు చేపట్టారు. రాష్ట్రంలో 645 హాట్ స్పాట్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆల్ప్రాజోలమ్, ట్రెమడాల్ లాంటి సైకోటిక్ మెడిసిన్?ను అనధికారికంగా విక్రయిస్తున్నారని పోలీసుల సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నారు. విజయవాడలో భవానీపురం, గుణదల ప్రాంతాల్లోని ఔషధ దుకాణాల్లో సైకోట్రోపిక్ డ్రగ్స్ దుర్వినియోగం జరుగుతున్నట్లు గుర్తించామని ఈగిల్ విభాగాధిపతి ఆకే రవికృష్ణ తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ అమ్మకాల నిరోధమే లక్ష్యంగా అధికారులు మెడికల్ దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. నెల్లూరు జిల్లాలోని పలు మెడికల్ దుకాణాల్లో విజిలెన్స్, డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆపరేషన్ గరుడలో భాగంగా ఆరు బృందాలుగా ఏర్పడిన అధికారులు నెల్లూరు నగరంలోని బోసుబొమ్మ, స్టోన్ హౌస్ పేట, మద్రాసు బస్టాండ్ ప్రాంతాలతో ఎ ా ట ం

మిగతా 3లో..

అధికారులు దాడులు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఔషధ దుకాణాలపై ఆపరేషన్ గరుడ లో భాగంగా నిర్వహిస్తున్న విజిలెన్సు దాడుల్లో అనంతపురంలో పలుచోట్ల మందుల దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. మత్తు కలిగించే ఔషధాలు విచ్చలవిడిగా విక్రయాలు చేస్తున్నట్లుగా ప్రాథమికంగా గుర్తించారు. పలు కంపెనీలకు చెందిన నిద్రమాత్రలు, మత్తు కలిగించే సిరప్?లు వైద్యుల సిఫార్సు లేకుండా కౌంటర్ డ్రగ్?గా విక్రయిస్తున్నారు. దీనిపై లోతుగా పరిశీలన చేస్తున్న విజిలెన్సు, ఔషధ నియంత్రణ విభాగం అధికారులు, ఈసారి పోలీసుల సహకారం కూడా తీసుకున్నారు.ఎక్కడైనా ఔషధ దుకాణాల్లో అక్రమాలు జరిగినట్లు నిర్దారణ జరిగినా, నిబంధనలకు వ్యతిరేకంగా ఔషధాలు విక్రయాలు చేసినట్లు ఆధారాలు లభించినా క్రిమినల్ కేసులు నమోదు చేసేలా పోలీసుల సహకారం తీసుకున్నారు. అనంతపురం నగరంలో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దుకాణాలను ఎంపికచేసుకొని విజిలెన్సు

మిగతా 3లో..

## జడ్జ్ ఇంట్లో అగ్ని ప్రమాదం

### ఆర్పేందుకు వెళితే డబ్బు కట్టలు

#### ఇదేం 'చెత్తకుప్ప కాదని బార్ అసోసియేషన్ వ్యాఖ్య

**టీ మీడియా ,మార్చి 21 ఢిల్లీ బ్యూరో :**




పెద్దమొత్తంలో డబ్బు కట్టలు దొరికిన దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయటాన్ని అక్కడి బార్ అసోసియేషన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఇది 'చెత్తకుండీ' కాదని పేర్కొంది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసినట్లు సమాచారం అందగానే ఈ మేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అనిల్ తివారీ పేరుతో ఓ తీర్మానం చేశారు.

మిగతా 3లో..

## అభివృద్ధికి సహకరించండి

### నాబార్డు చైర్మన్ ని కోరిన సీఎం రేవంత్ రెడ్డి



**టీ మీడియా,మార్చి 21,హైద్రాబాద్ బ్యూరో:**

రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేపట్టిన పథకాలకు గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి కింద తగిన విధంగాసహకరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ ని కోరారు. తక్కువ వడ్డీకి రుణాలను అందజేయాలని కోరారు.నాబార్డు చైర్మన్ షాజీ కృష్ణన్ వీ తో పాటు బ్యాంకు ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి తో సమావేశమైంది. తెలంగాణలో సహకార సొసైటీలను బలోపేతం చేయడంతో పాటు కొత్తగా మరిన్ని సహకార సొసైటీలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారు అడిగారు.మైక్రో ఇరిగేషన్‌కు నిధులు ఇవ్వాలని, స్వయం సహాయక సంఘాల మహిళా గ్రూపులకు ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని కోరారు. ఐకేపీ, గోడౌన్స్, రైస్ మిల్లులను నాబార్డుకు అనుసంధానం చేయడం ద్వారా రాష్ట్రంలో మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచడానికి సహకరించాలని కోరారు.స్వయం సహాయక మహిళా సంఘాలకు అందించే సోలార్ ప్లాంట్స్ నిర్వహణను కూడానాబార్డుకుఅనుసంధానం చేయాలని సూచించారు. అలాగే కొత్త గ్రామ పంచాయతీలకు రూరల్ కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.నాబార్డు అమలు చేస్తున్న పథకాల కింద ఈ ఆర్థిక


మిగతా 3లో..

## ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి సొంతం

### అపవిత్రతకు చోటు లేదు

#### మీడియా సమావేశం లో సీఎం చంద్రబాబు


**టీ మీడియా,మార్చి 21, తిరుమల :**



ఏడుకొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. తిరుమల క్షేత్ర అభివృద్ధిపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్యచౌదరితో సమీక్ష నిర్వహించిన సీఎం అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నామని చంద్రబాబు తెలిపారు. ముఖ్యమంత్రులు కూడా ముందుకొస్తే ఆలయ నిర్మాణాలు చేపడతామన్నారు.హిందువులు ఎక్కువ ఉండే విదేశాల్లో కూడా ఆలయాలను నిర్మించే ఆలోచన ఉందన్నారు. ఏడుకొండలను ఆనుకొని గతంలో ముంతాజ్ హోటల్?కు ఇచ్చిన అనుమతులు రద్దు చేస్తున్నామన్నారు. ముంతాజ్ హోటల్‌కు 20 ఎకరాలు కేటాయించారని, 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు కేటాయింపులను రద్దు చేశామన్నారు. ఏడుకొండలను ఆనుకొని వాణిజ్యపరమైన అంశాలను అనుమతించమన్న సీఎం, అపవిత్రం చేసే కార్యక్రమాలు ఎక్కడా ఉండకూడదన్నారు. వెజిటేరియన్ మాత్రమే పెడతామని

మిగతా 3లో..

# కోనేరును కబ్జా చేస్తున్న మసీదు కమిటీ



**టీ మీడియా, మార్చి 21 ,నర్వ :**

నర్వ మండల కేంద్రంలో మజీద్ ముందు ఉన్న భగాయితీబావి (కోనేరు) ఖాబ్జా కు గురవుతుంది అని నర్వ తాసిల్దార్ కు పిర్యాదు చేసిన విహెచ్పి , భజరంగ్ దళ్. నర్వ మండల కేంద్రంలో మజీద్ ముందు ఉన్న భగాయితీ బావి (కోనేరు) ఖబ్జాకు గురి అవుతున్నదని, 21-09-2021 -రోజున గత తాసిల్దార్ కు విన్న వించడం జరిగింది. మళ్ళీ నేడు బాగాయితి బావి అక్రమించేందుకు మళ్ళీ మజీద్ సంబంధించి ముస్లిం సోదరులు కాంపౌండ్ నిర్మాణం చేపడుతునందున ఈ యొక్క బాగాయితీ భావి (కోనేరు) మా గ్రామము ఏర్పడిన నాటి నుండి యిబావి(కోనేరు) నీటి పవిత్రంగా భావిస్తూ కోటమైసమ్మకు హిందూ సాంప్రదాయ ప్రకారం, పూజకు, అభిషేకాలకు వాడినము అని నేడు విశ్వహిందూ పరిషత్ , భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు మరొక్కసారి బాగాయితి బావిని ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిందిగా కోరడం జరిగింది .గత గ్రామ సర్పంచులు కూడా ఈ యొక్క ని నీటిని గ్రామదేవతలకు అభిషేకాలకు వినియోగించేవారు. కావున ఈ భావి(కోనేరు) హిందువుల కు చెందినది. కావున ఈ కొనేరు బావిని ఖబ్జా కాకుండ చూడగలని, దీనిలో భాగంగా మజీదు క్రింది బాగంలో కాకతీముల కాలంలో రామాలయ నిర్మాణం జరిగి 800 సం?రాలు అయినవి. ఆ పక్కన మసీదు క్రింద వున్న ఆలయ జ్ఞాపక గుర్తులను ఆయొక్క కోనేరుకు యీశాన్య బాగంలో హిందూ దేవాలయ విగ్రహాలు పడివున్నవి అయొక్క దేవాలయానికి సంబందించినదే. ఆ కోనేరును, గ్రామంలో గల వెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీ కృష్ణ దేవాలయం గతంలో కాకతీయులు నిర్మించిన ఆనవాళ్ళు వున్నది. కావున ఆయొక్క బాగాయితి బావి (కోనేరు) ని ఆక్రమణకు గురికాకుండా చూడాల్సిందిగా తాసిల్దార్ ని విశ్వహిందూ పరిషత్భజరంగ్ దళ్మండల శాఖ కోరుతుంది.



## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 21, వనపర్తి బ్యూరో :**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 29వ వార్డ్( న్యూబస్ స్టాండ్) ప్రక్కన దావాజిపల్లికి చెందిన సుమిత్ర శ్రీశైలం నాయుడు సంజన టీ టిఫిన్ సెంటర్ నూతనంగా ప్రారంభించారు.వారి ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.స్వయం ఉపాధిని ఎంచుకున్న దంపతులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సన్మానించి అభినందించారు. సుమిత్ర శ్రీశైలం నాయుడు మాట్లాడుతూ మా పిలుపు మేరకు మా టీ స్టాల్ ప్రారంభించి మాకు దీవెనలు అందజేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్,మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,ప్రేమ్ నాథ్ రెడ్డి,పెద్దముక్కుల.రవి, విజయ్, చిన్నారెడ్డి, కావాలి.రవి,జోహేబ్బ్ హుస్సేన్,స్టార్.రహీమ్, ఆరీఫ్, నీల స్వామి, రిటైర్డ్ ఆర్.టి.సి ఉద్యోగులు ఉన్నారు.

## వీధి కుక్కల నుండి చిన్నపిల్లలను కాపాడాలి

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్

**టీ మీడియా, మార్చి 21, వనపర్తి బ్యూరో :**



వీధి కుక్కల బారి నుండి చిన్నపిల్లలను , ప్రజలను కాపాడండి. అలాగే ఇళ్లల్లోకి వెళ్లి మహిళలను వేధిస్తున్న కోతులను పట్టి అడవుల్లో వదిలేయండి అని అఖిల పక్ష ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. వనపర్తి లో వీధి వీధికి 30 నుండి 50 వరకు కుక్కలు సంచరిస్తూ చిన్న పిల్లల వెంట పడుతూ వారిని కరుస్తున్నాయని, అలాగే పాదాచారులు అయిన మహిళలపై టూ వీలర్స్ పై వెళ్లే పురుషులపై దాడి చేస్తున్నాయని, వీధి కుక్కలు ఎక్కువైనా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా, కుంటి సాకులు చెప్పుతూ అధికారులు కాలం వెళ్లిపుచ్చు తున్నారనీ. అలాగే కోతులు వందలుగా, మందలుగా తిరుగుతూ ఇంట్లోకి వచ్చి మహిళలపై దాడి చేస్తున్నాయని, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కమీషనర్ ను, సానిటరీ ఇన్స్పెక్టర్ ను ప్రశ్నించిన ఐక్యవేదిక . గతంలో యాంటీ బర్త్ కేర్ సెంటర్ ఏర్పాటు చేసి కుక్కలను అక్కడికి తరలించే వారినీ , దానికై మున్సిపాలిటీ నుండి కోటి రూపాయల నిధులు కేటాయిం చారని అది వృధాగా ఉందని కనుక వెంటనే దాన్ని వినియోగంలోకి తెచ్చి కుక్కల్ని పట్టి అక్కడ సంరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ యాదవ్ తో పాటు, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్వర్లు, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, బీసీ సంఘం నాయకులు గౌనికడి యాదయ్య, బీ.ఎస్.పి టౌన్ ప్రెసిడెంట్ గంధం భరత్, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 21, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ అమీర్ (సుల్తాన్ మీర్జా) ఏర్పాటు చేసినటువంటి ఇఫ్తార్ విందు కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి,తెలంగాణ స్టేట్ వర్క్ బోర్డ్ చైర్మన్ అజ్మత్ తుల హుస్సేని గారితో కలిసి పాల్గొన్నారు పున్నారెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరుల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ యొక్క ఇఫ్తార్ వేడుకలలో పాల్గొనడం తనకు ఎంతో సంతోషం గా ఉందని, ఇది మన దేశ ఔన్నత్యాన్ని , సంస్కృతిని , సాంప్రదాయాన్ని పెంపొందించే పండుగ అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ హజ్ కమిటీ మెంబర్ ముజీబ్ ఖాన్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఉస్మాన్ అహ్మద్ ఖాన్, ఇంచార్జ్ మేడ్చల్ మల్కాజ్గిరి మైనారిటీ డిపార్ట్మెంట్ హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సయ్యద్ జహంగీర్ హుస్సేన్ ,రషీద్ బేగ్, రషీద్,కూన రఘుగౌడ్,128 డివిజన్ అధ్యక్షులు పందరి, పల్వార్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎచ్ఎంటి మేనేజ్మెంట్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, మార్చి 21, మేడ్చల్:**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని జీడిమెట్ల ఎచ్ఎంటి కంపెనీ జిఎం రాజ బాబు, జెజిఎం షాహిన్,ఎచ్ ఆర్ కార్తీక్ తో జరిగిన యూనియన్ ఇంట్రడక్షన్ సమావేశంలో యూనియన్ లీడర్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ యూనియన్ లీడర్స్ తో కలిసి పాల్గొన్నారు.అనంతరం యూనియన్ లీడర్స్ కార్మికులతో కలిసి ఎచ్ఎంటి కంపెనీని పర్యవేక్షించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు.యూనియన్ లీడర్స్ కార్మికులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కార్మికుల సమస్యల పట్ల ఎచ్ఎంటి కంపెనీ మేనేజ్మెంట్ సభ్యులు సానుకూలంగా స్పందించి,కార్మికుల సమస్యలు సత్వరగా పరిష్కారించడానికి హామీ ఇచ్చారని అన్నారు.రిటైర్మెంట్ కార్మికుల బకాయిలపై కూడ చర్చించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ లీడర్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ పి.శ్రీశైలం,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ కేశవ్,రతన్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ నాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఏ.లక్ష్మణ్ జి, జెయింట్ సెక్రెటరీ నరసింహ చారి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాంబాబు,ట్రెజరర్ శ్రీహరి గార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఫ్యాడ్లు పెన్నులు పంపిణీ

**టీ మీడియా, మార్చి 21, వనపర్తి బ్యూరో :**

మదనాపురం మండల కేంద్రంలో కేజీబీవీ హాస్టల్లో పదవ తరగతి విద్యార్థులకు బి, మహేందర్ నాయుడు బిసి పొలిటికల్ జేఏసీ మండల అధ్యక్షులు ఫ్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు.మంచి ఉత్తీర్ణత సాధించాలని హాస్టల్ కు తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని విద్యార్థులను అభినందించారు.హాస్టల్ కోసం ఎన్నో సమస్యల మా దృష్టికి వస్తే బిసి పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించే విధంగా పోరాటాలు చేశాము అదే విధంగా ముందు ముందు ఏ కార్యక్రమాలు గాని చేయటానికి బిసి పొలిటికల్ జేఏసీ ముందు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎ,బాలరాజ్ , షేక్ అశోక్, చంద్రశేఖర్, రాజ వర్ధన్, తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ

**టీ మీడియా ,మార్చి 21 ,కొత్తకోట :**

దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన దేవరకద్ర ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతుఇందిరమ్మ ఇళ్లు అంటేనే బడుగు బలహీన వర్గాలకు ఆనందంతో కూడుకున్న విషయం అని ముఖ్యంగా ఇళ్లు లేని నిరుపేదలకు గతంలో ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే అని అన్నారు, ఇన్నాళ్లకు మళ్లి నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పతాకాన్ని అరు గ్యారంటీ లో పెట్టడం జరిగిందని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లను మంజూరు చెయడం జరిగిందని ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చెయ్యడం జరుగుతుందని అన్నారు, సోత స్థలం ఉండి ఇళ్లు లేనివారిని ఎంపిక చెయ్యడం జరుగుతుందని అన్నారు మా దేవరకద్ర నియోజకవర్గం ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గృహ నిర్మాణ మంత్రి కి అర్థిక శాఖ మంత్రి కి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.

## చికెన్ షాప్ను ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 21, మేడ్చల్:**



శుక్రవారం రోజు 125 డివిజన్ లోని గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్ వాసులు ఎండి జాహిద్ కైలాష్ హీల్స్ లో నూతనంగా ఏర్పాటు చేసుకున్న చికెన్ సెంటర్ ను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, సయ్యద్ షఫీ, ఎండి గఫ్ఫార్, అజయ్ , 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**టీ మీడియా, మార్చి 21, మేడ్చల్ :**



బోయినపల్లి క్యాంపు కార్యాలయంలో మేడ్చల్ నియోజకవర్గంలోని పలువురికి మంజూరు అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను,ఎల్ ఓ సి ను చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మేడ్చల్ మున్సిపాలిటీ కు చెందిన సిద్దార్థ్ కూ 2.25లక్షల ఎల్ఓసి,మేడ్చల్ మండలం శ్రీ రంగవరం గ్రామానికి చెందిన నీలాయ్య కూ 13,500 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు,బోడుప్పల్ కూ చెందిన మీనా కూ 43,500 రూపాయల చెక్కులను లబ్ధిదారులకూ పంపిణి చేశారు, ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కలెక్టర్ జన్మదిన వేడుకలు

**టీ మీడియా, మార్చి 21, వనపర్తి బ్యూరో :**



వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జన్మదిన వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి జిల్లాలోని ప్రముఖులు జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభికి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేయగా సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులు, కలక్టరేట్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది కలెక్టర్ చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## చికెన్ బిర్యానీలో బొద్దింక

- ఫైన్తో పాటు హెూటల్కు తాళం

**టీ మీడియా ,మార్చి 21 , హైదరాబాద్ బ్యూరో:**



బిర్యానీ అంటే ఎవరికి నచ్చదు చెప్పండి. బిర్యానీ అంటేనే ఓ ఎమోషన్?. చాలా మందికి చికెన్ బిర్యానీ, దమ్? బిర్యానీ మటన్? బిర్యానీ, ఫిష్? బిర్యానీ, కుండ బిర్యానీ, ప్రాన్స్? బిర్యానీ నచ్చిన హెూటళ్లకు వెళ్లి ఎంచక్కా తినేస్తారు. కానీ ఈ మధ్య కొన్ని హెూటళ్లలో నాణ్యత లేని ఆహార పదార్థాలను వాడుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల ఇలాంటి ఘటనలు ఎన్నో వెలుగులోకి వచ్చాయి. చికెన్? బిర్యానీలో కప్ప, నకిలీ అల్లం వెల్లుల్లి పేస్ట్, పురుగులు ఇలా నిత్యం కల్తీ ఆహారాలు బయటపడుతూనే ఉన్నాయి. తాజాగా ఓ హెూటల్?లో బిర్యానీలో బొద్దింక దర్శనం ఇచ్చింది. దీంతో అక్కడ ఉన్న భోజనప్రియులు ఒక్కసారిగా కంగుతిన్నారు. ఈ ఘటన జనగామలో చోటు చేసుకుంది.హెూటల్ సీజ్ - రూ.10,000 జరిమానా : జనగామలోని హెూటల్లో ఓ వినియోగదారుడు తీసుకున్న చికెన్ బిర్యానీలో బొద్దింక వచ్చింది. జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి తెలిపిన వివరాల ప్రకారం రఘునాథపల్లికి చెందిన సాంబరాజు జనగామలోని క్యాటిక్యూ బిర్యానీ హెూటల్కు భోజనం చేయడానికి వచ్చాడు. ఆయనకు అందించిన బిర్యానిలో ఓ చికెన్ ముక్కపై బొద్దింక ఉంది. అది చూసిన సాంబరాజు విస్తుపోయాడు. హెూటల్ నిర్వాహకులను ప్రశ్నించాడు. చికెన్లో వచ్చిందేమో అంటూ వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని సాంబరాజు అన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు జిల్లా ఆహార భద్రత తనిఖీ అధికారి కృష్ణమూర్తి, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ పులి శేఖర్, ఎస్సై రాజేష్లు క్యాటిక్యూ బిర్యానీ హెూటల్కు వచ్చి విచారణ చేపట్టారు.అధికారులు హెూటల్ను సీజ్ చేయడంతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు ఆహార భద్రత తనిఖీ అధికారి కృష్ణమూర్తి తెలిపారు.దోశలో బొద్దింక ప్రత్యక్షం : ఇలాంటి ఘటనే గత నెల 28న హైదరాబాద్?లో చోటు చేసుకుంది. ఓ స్టార్? హెూటల్లో వడ్డించిన దోశలో బొద్దింక ప్రత్యక్షమైన ఘటన హైదరాబాద్?లో కలకలం రేపింది. ఈ విషయమై జీహెచ్?ఎంసీ అధికారులకు వినియోగదారులు ఫిర్యాదు చేయడంతో సంబంధిత హెూటల్?లో తనిఖీలు నిర్వహించారు. హెూటల్లోని వంటగదిని ఫుడ్? ఇన్?స్పెక్టర్?? పరిశీలించగా బొద్దింకలు దర్శనమిచ్చాయి.



## ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవం

**టీ మీడియా, మార్చి 21, వనపర్తి బ్యూరో :**

సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రపంచ కవితా దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ మనసు లోతుల్లో దాగివున్న భావాన్ని,అనుభవాన్ని,బాధను,లోతైన గాథల్ని వ్యక్తీకరించేందుకు అనుసరించే ఒక ప్రక్రియ కవిత అని వివరించారు. హృదయంలోని భావాలను అర్థవంతంగా స్ఫూర్తివంతగా ప్రకటించే సామర్థ్యం కొందరికి మాత్రమే ఉంటుందనీ అలా తమదైన శైలిలో కవితలు రచించి పాఠకులను ఆకట్టుకున్న కవులు మన జిల్లాలో ఎంతో మంది ఉన్నారని శంకర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో దాదాపు ఇరవై మంది కవులు కవితాగానం చేశారు. వీరిని నిర్వాహకులు శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో కవులు జనజ్వాల శివరాజలింగం, బైరోజు చంద్ర శేఖర్, వెంకటయ్య, సత్తార్,బాబుగౌడ్, ఉప్పరి తిరుమలేశు, డా.తుర్పింటి నరేష్ కుమార్ ,బుచ్చిబాబు,వీరాచారి,కొత్తకాపు నారాయణ రెడ్డి , శివలింగం, డా. అనంతప్ప, డా.రాములు, రాంరెడ్డి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రపతిని కలిసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**టీ మీడియా, మార్చి21, పెద్దపల్లిబ్యూరో:**

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ, ఇతర సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రపతితో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, ప్రజాసంబంధిత అంశాలు, ఇతర కీలక విషయాలపై చర్చ జరిగాయి.రాష్ట్రపతిని కలిసిన ప్రత్యేక సందర్భంలో గడ్డం వంశీకృష్ణ రాష్ట్ర అభివృద్ధికి, పెద్దపెల్లి అభివృద్ధికి కేంద్రం యొక్క తోడ్పాటును అందించాలని కోరారు.



## హనుమంత్ రెడ్డిని కలిసిన మార్కెట్ కమిటీ సభ్యులు

**టీ మీడియా, మార్చి 21, మేడ్చల్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు శుక్రవారం రోజు పలు సమ్యస్యల పై నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి విన్నపించుకోగా సానుకూలంగా స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిచాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గాదె వినోద్, మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ మరియు కుత్బుల్లాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులర్ చేయాలి


**టీ మీడియా మార్చి 21 ,మక్తల్:**



అఖిల భారత సిఐటియు పిలుపుమేరకు జిల్లావ్యాప్తంగా పీహెచ్సీ , సబ్ సెంటర్ల ముందు నిరసనలు తెలియజేసిన ఆశ వర్కర్లు. దేశ ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ పథకాన్ని రెగ్యులరైజ్ చేసి ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించి అమలు చేయాలని నారాయణపేట జిల్లా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రాజ్ , కర్ని పి హెచ్ సి అధ్యక్షురాలు యశోద, ఇందిరా, అమీనా బేగం డిమాండ్ చేశారు. మక్తల్ మండలంలోని కర్ని పి.హెచ్.సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు .నిరసన కార్యక్రమంలో ఆశలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.ఆశ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ( ఏ డబ్ల్యూ ఎఫ్ ఎఫ్ ఐ ) ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో ఆందోళనలు చేస్తున్నామన్నారు. 45వ, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం పెన్షన్ సామాజిక భద్రత ప్రయోజనాలను ఆశా కార్యకర్తలు కల్పించాలన్నారు.కరోనా కట్టడిలో ఆశ కార్యకర్తలు తగిన రక్షణ కవచాలు లేకున్నా తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశ ప్రజల ప్రాణాలను కాపాడినారన్నారు.అందుకే ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ ) ఆశా కార్యాకర్తలను గ్లోబల్ లీడర్ గా గుర్తించిందన్నారు .జాతీయ ఆరోగ్యం మీషన్( ఎన్ హెచ్ ఎం ) పరిధిలో దేశ వ్యాప్త 10 లక్షలు 9 వేల మంది ఆశలు పనిచేస్తున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం జాతీయ ఆరోగ్య మిషన్( ఎన్ హెచ్ ఎం )ను శాశ్వత ఆరోగ్య కార్యక్రమం పథకంగా మార్చాలని డిమాండ్ చేశారు .దేశ వ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితులను అమలులోకి తీసుకురావాలన్నారు.వేతనంతో కూడుకున్న ప్రసూతి సెలవులు 20 రోజుల క్యాజువల్ లీవులు వైద్య సెలవులు అమలు చేయాలన్నారు.సీనియార్టీ ప్రకారం ఆశలను ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడుకున్న అవినీతిపత్రం కర్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ నాయకులు అనిత, సుజాత, అనురాధ, యు. సావిత్రమ్మ, రాజేశ్వరి, ఆశ కళావతి, పుష్ప రవీంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ తాసిల్దార్ సస్పెన్షన్

**టీ మీడియా,మార్చి 21,యాదాద్రి :**



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం తహశీల్దార్ ను కలెక్టర్ హనుమంతరావు, సస్పెండ్ చేశారు. బీబీనగర్ మండలం పడమట సోమారం,గ్రామంలో ఫీల్డ్ లో ప్లాంట్లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్కు డేటా కరెక్షన్ ద్వారా పాస్ బుక్స్ జనరేషన్ కు బాధ్యులైన తాసిల్దార్ ను సస్పెండ్ చేశారు. రెవెన్యూ అధికారులు..తహశీల్దార్ శ్రీధర్ ఖాళీ స్థలానికి పాసు పుస్తకం జారీచేసిన విషయమై వచ్చిన అభియోగాల నేపథ్యంలో ఆయనపై సస్పెండ్ వేటు పడింది. బీబీనగర్ మండలం పడమట సోమారం గ్రామంలో ఫీల్డ్ లో ప్లాట్లు ఉన్నప్పటికి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా పాసుబుక్ డేటా కరెక్షన్ ద్వారా పాసుబుక్ జనరేషన్ కు బాధ్యులయిన తహశీల్దార్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.రెవెన్యూ అధికారులు తప్పిదాలు చేసినట్లయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో రెవెన్యూ శాఖలో అక్రమాల పర్వం ఒక్కొటిగా బయటపడుతున్నాయి. ఇటీవల మోతే మండలం తహశీల్దార్ సంఘమిత్ర సహా ఆర్ఐ, మీ సేవ నిర్వాహకులు పహాణీల టాంపరింగ్ కేసు లో సస్పెండ్ కు గురికాగా, పోలీసు కేసులతో రిమాండ్ కాబడ్డారు.

# బెట్టింగ్ కుమరో యువకుడు బలి

- రూ.10 లక్షలు నష్టపోయిన యువకుడు



**టీ మీడియా ,మార్చి 21 ,పెద్దపల్లి బ్యూరో :**
బెట్టింగ్ యాప్స్ ఈ పేరు ప్రస్తుతం తెలంగాణలో మారు మోగుతోంది. ఎందుకంటే ఎంతోమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. బెట్టింగ్ యాప్స్?ను? ప్రమోట్ చేస్తున్న సెలబ్రిటీలందరిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఇప్పుడు బలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా బెట్టింగ్ యాప్స్ బారిన పడి లక్షల్లో అప్పులు చేసి తీర్చలేని పరిస్థితుల్లోకి యువత వెళ్లిపోతున్నారు. దీంతో ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ఈ యాప్స్ ప్రచారకర్తలతో పాటు నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది.

**మరో యువకుడు బలి**
బెట్టింగ్ యాప్?లో డబ్బులు పెట్టి మోసపోయిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన పెద్దపల్లి జిల్లా సింగిరెడ్డి పల్లెలో చోటుచేసుకుంది. మంథని మండలం విలోచవరంకు చెందిన సాయితేజ అనే యువకుడు సమీపంలోని గోదావరిఖనిలో ఓ డయోగ్నస్టిక్ సెంటర్?లో పని చేస్తున్నాడు. ఏకంగా రూ. 10 లక్షలు అప్పుచేసి బెట్టింగ్ యాప్?లో డబ్బులు పెట్టి పోగొట్టుకున్నాడు.

**పురుగుల మందు తాగి**
అప్పులు తీర్చలేక ఈనెల 18(మంగళవారం)న సింగిరెడ్డి పల్లెలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆ వెంటనే మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈరోజు సాయితేజ మృతి చెందాడు. బెట్టింగ్ యాప్?లో రూ. 10 లక్షలు పెట్టి ఆర్థికంగా నష్టపోవడం వల్లే ఇదంతా జరిగినట్లు కుటుంబసభ్యులు వాపోతున్నారు. ఈ మేరకు గోదావరిఖని టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ కెమెరాలు నిఘాలో ఇంటర్ మూల్యాంకనం

**టీ మీడియా,మార్చి 21,హైదరాబాద్ బ్యూరో:**



తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ జవాబు పత్రాల మూల్యాంకనం ఈసారి సీసీ కెమెరాలు నిఘా మద్యం మొదలైంది, మూల్యాంకనాన్ని పకడ్బం దీగా నిర్వహించాలని నిర్ణయించిన ఇంటర్ బోర్డు ఈసారి 19 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిసింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు గురువారం మార్చి 20తో ముగిశాయి. ఇక ఒకేషనల్ బ్రిడ్జి కోర్సు పరీక్షలు ఉండటంతో అవి మార్చి 22తో ముగియను న్నాయి. మొత్తం 16 రోజులపాటు కొనసాగిన ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. దీంతో బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు విద్యార్థులతో కిక్కిరిశాయి. ఏడాదిపాటు అధ్యాపకులు చెప్పే పాఠాలు శ్రద్ధగా వింటూ పుస్తకాలతో కుస్తీపట్టిన విద్యార్థులు వార్షిక పరీక్షలు ముగియడంతో కేరింతలు కొడుతూ సందడి చేశారు. చివరి రోజు పరీక్ష రాసి కేంద్రాల నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ, హల్‌చల్ చేశారు. కాగా మార్చి 5న ఇంటర్ పరీక్షలు ప్రారంభ మవగా మార్చి 20వ తేదీతో ముగిశాయి. ఇక అక్కడక్కడ కొందరు విద్యార్థులు కాఫీయింగ్‌కు ప్రయత్నించడంతో అధికారులు వారిని డీబార్ చేశారు. దాదాపు అన్ని పరీక్ష కేంద్రా ల్లో పరీక్షలు ప్రశాం తంగా జరిగాయి. తొలిసారిగా మూల్యాంకన కేంద్రాల్లో బయోమెట్రిక్ ..మరోవైపు ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం బుధవారం నుంచే ప్రారంభమైంది. జవా బుపత్రాల మూల్యాంకనం నేపథ్యంలో ఇంటర్‌బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. మూల్యాంకన కేంద్రాల్లో తొలిసారిగా ఆధార్‌బేస్డ్ బయోమెట్రిక్ హాజరును అమలుచేయాలని నిర్ణయించింది. ఇంటర్ జవాబుపత్రాల మూల్యాం కనాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 సెంటర్లల్లో నిర్వహిస్తున్నారు. మార్చి 19 నుంచి ఏప్రిల్ 10వ తేదీ వరకు మూల్యాం కన ప్రక్రియ కొనసాగనుంది. ప్రతి సెంటర్‌లో 600 నుంచి 1200 మంది వరకు సిబ్బం ది మూల్యాంకన విధుల్లో పాల్గొంటారు. అలాగే ఇంటర్ బోర్డు బీఐఈ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ యాప్‌లో వేలిముద్రలు లేదా ఫేసియల్ రికగ్నిషన్ ద్వారా హాజరు చేయ వచ్చు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం అనంతరం మరో పది రోజుల్లో మార్కులను ఎంటర్ చేసే ప్రక్రియ పూర్తి చేసి,

# బజాజ్ ఫైనాన్స్ వేధింపులు

- తాళిని వాళ్ల ముఖంపై విసిరిన మహిళ

**టీ మీడియా,మార్చి 21,కర్నూలు :**



ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల ఆగడాలు రోజురోజుకు హద్దుమీరుతున్నాయి. ఈ వేధింపుల కారణంగా ఇప్పటికే చాలా మంది ఆత్మహత్యలు చేసుకోగా.. తాజాగా కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో బజాజ్ ఫైనస్ కంపెనీలో ఓ వివహిత ఆత్మహత్య యత్నం కలకలం రేపింది. కరోనా సమయంలో తన ఇంటిని తాకట్టు పెట్టి వెంకటలక్ష్మి అనే వివహిత 19 లక్షలు అప్పు తీసుకోని వాయిదాల పద్ధతిలో కొన్ని నెలలు సక్రమంగా కడుతుండగా, కొన్ని నెలల క్రితం కొన్ని ఇబ్బందులతో నెల వాయిదాలు కట్టకపోవడంతో బ్యాంకు సిబ్బంది ఇంటికి తాళం వేశారు. దీంతో కొన్ని నెలలు సమయం తీసుకొని కొంత డబ్బులు బ్యాంకు కు జామచేస్తే, ఇంటికి వేసిన తాళం తమ చేతికి ఇచ్చారన్నారు.అయితే తిరిగి కొంత డబ్బు కట్టాల్సి ఉంటే, అవి కూడా మొత్తం కట్టినా చివరికి నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వకుండా మళ్లీ పెనాల్టీ లు ఏడు లక్షల రూపాయలు కట్టాలని చెప్పడంతో, మహిళా, భర్త ఇద్దరు కలిసి బ్యాంకు దగ్గరకు చేరుకొని బ్యాంకు సిబ్బందితో వాగ్వదానికి దిగి ఆమె మెడలో ఉన్న మంగళ సూత్రం బ్యాంకు సిబ్బంది ముఖంపై విసిరి కొట్టి, అక్కడే పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే పక్కన ఉన్న వారు ఆమె చేతిలో ఉన్న పురుగుమందు డబ్బ తీసుకోవడంతో అంత పెద్ద ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేయగా బ్యాంకు సిబ్బంది మహిళకు నో డ్యూ సర్టిఫికెట్ ఇస్తామని హామీ ఇచ్చారు.



# బెట్టింగ్ యాప్స్ వ్యవహారం

- హైకోర్టులో యాంకర్ శ్యామలకు ఊరట

**టీ మీడియా ,మార్చి 21 , హైదరాబాద్ బ్యూరో:**
యాంకర్ శ్యామలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆమెను అరెస్టు చేయవద్దంటూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం పోలీసులను ఆదేశించింది. బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ వ్యవహారంలో తనపై పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని శ్యామల హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషన్?పై విచారణ జరిపిన హైకోర్టు శ్యామలను అరెస్టు చేయొద్దంటూ పోలీసులను ఆదేశించింది. సోమవారం నుంచి పోలీసుల ఎదుట హాజరు కావాలని, విచారణకు సహకరించాలని పిటిషనర్? శ్యామలను హైకోర్టు ఆదేశించింది. నిషేధిత బెట్టింగ్? యాప్స్?ను ప్రచారం చేసినందుకు సోషల్? మీడియా ఇన్?ఫ్లూయెన్సర్లపై పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం విధితమే. ఇప్పటికే పలువురికి నోటీసులు జారీ చేశారు.

**పిటిషన్ వేసిన యాంకర్ శ్యామల**
అంతకు ముందు తనపై నమోదైన ఎఫ్?ఐఆర్?ను కొట్టివేయాలని యాంకర్? శ్యామల హైకోర్టును ఆశ్రయించారు. బెట్టింగ్ యాప్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆమె పిటిషన్ వేశారు. దీనిపై నేడు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరగనుంది. బెట్టింగ్ యాప్?లను ప్రమోట్ చేసినందుకు పంజాగుట్ట ఠాణాలో శ్యామలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. సోషల్? మీడియాలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో టీవీ యాంకర్ విష్ణుప్రియ, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ రీతూ చౌదరిలను పంజాగుట్ట పోలీసులు నిన్న (గురువారం) సుదీర్ఘంగా విచారించారు.


# బీజేపీ ఎమ్మెల్యేలపై సస్పెన్షన్ వేటు

చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. హనీ ట్రాప్‌పై విచారణను పక్కనపెట్టి ప్రభుత్వం ముస్లిం కోటా బిల్లును పాస్ చేయడాన్ని విమర్శిస్తూ, స్పీకర్ చుట్టూ చేరి నిరసన తెలిపారు. బీజేపీ నేతల తీరుపై రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒకసారి కేసు నమోదై, దర్యాప్తు ప్రారంభం అయితే హనీట్రాప్‌లో ఎవరి ప్రమేయం ఉన్నట్లు తేలినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.తమ ప్రభుత్వానికి ఎవరినీ రక్షించే ఉద్దేశం లేదని, చట్టప్రకారం దోషులకు తప్పకుండా శిక్ష పడుతుందని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపిస్తామని హోంమంత్రి జి.పరమేశ్వర హామీ ఇచ్చినప్పటికీ, అసెంబ్లీలో బీజేపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని సీఎం విమర్శించారు.రాష్ట్రానికి చెందిన అనేక మంది రాజకీయ నేతలు హనీ ట్రాప్‌లో చిక్కుకుపోయారని కర్ణాటక సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న ఇటీవల అసెంబ్లీలో చెప్పడం తీవ్ర చర్చనీయాంశమైంది. తనకు తెలిసినంత వరకు కనీసం 48 మంది ఇందులో ఉన్నారని మంత్రి పేర్కొన్నారు. సీడీలు, పెన్‌డ్రైవ్‌లలో వారి అసభ్య వీడియోలు ఉన్నాయని అన్నారు. ఇది ఏ ఒక్క పార్టీకో పరిమితమైన విషయం కాదని స్పష్టం చేశారు. అధికారపక్షం సహా విపక్షానికి చెందినవారు కూడా వీరిలో ఉన్నారని స్పష్టం చేశారు. అంతకు ముందు ఇదే అంశంపై మంత్రి సతీశ్ జార్కిహోళీ మాట్లాడుతూ, ఒక మంత్రిపై రెండుసార్లు హనీ ట్రాప్ యత్నం జరిగిన విషయం వాస్తవమేనని తెలిపారు. అయితే, ఇది రాష్ట్రానికి కొత్త కాదని, రాజకీయ ప్రయోజనాల కోసం కొంత మంది వీటిని వాడుకుంటున్నారని చెప్పారు.

# అభివృద్ధికి సహకరించండి

సంవత్సరంలో మంజూరైన నిధులు మార్చ్ 31 లోగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు. నాబార్డు పరిధిలోని స్కీములన్నింటినీ వచ్చే ఆర్థిక సంవత్సరంలో వీలైనంత ఎక్కువ ఉపయోగించుకోవాలని చెప్పారు. కొత్త జిల్లాల్లో కొన్ని డీసీసీబీలు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా నాబార్డు చైర్మన్ముఖ్యమంత్రితో ప్రస్తావించారు.ఈసమావేశంలో తెలంగాణ వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి గారు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ గరుడ



అధికారులు దాడులు నిర్వహించారు. వైద్యుల సిఫార్సు లేకుండా మందులు విక్రయిస్తున్న వైనంపై పరిశీలన చేస్తున్నట్లు విజిలెన్సు విభాగం జిల్లా అదనపు ఎస్పీ అంకె ప్రసాద్ చెప్పారు.
ఆపరేషన్ గరుడలో భాగంగా ఉమ్మడి కడప జిల్లాలలో విజిలెన్స్, డ్రగ్ కంట్రోల్ అధికారులు పలు ఔషధ దుకాణాలపై దాడులు నిర్వహించారు. అందులో భాగంగా జనత మందుల దుకాణంలో కూడా దాడులు చేపట్టారు. అమ్మిన మందులకు దుకాణంలో ఉన్న మందులకు పొంతనలేదని అధికారులు గుర్తించారు. కొన్ని మందుల వివరాలను రికార్డ్స్?లో పొందుపరచలేదని అధికారులు గుర్తించారు.
ఈ మేరకు దస్త్రాలు సరిగా లేని దుకాణాలపై కేసులు నమోదు చేస్తున్నట్లు ఏఎస్పీ పేర్కొన్నారు. డాక్టర్ల మందుల చీటీ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ మందులు విక్రయించరాదని దుకాణదారులను హెచ్చరించారు. కొన్ని మందులు మానసిక రోగులకు ఉపయోగిస్తారని వాటిని కొంతమంది యువత మత్తుమందుగా ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ఉమ్మడి కడప జిల్లాలలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

# మహిళా బ్యాంకు పేరుతో భారీ మోసం

- కోట్లు దోచేసి, మహిళలకు-టోపి




**టీ మీడియా,మార్చి 21,నంద్యాలబ్యూరో:**
మీ బ్యాంక్ ఖాతా వివరాలు ఎవరికీ చెప్పొద్దు. సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడొద్దు.. ఈ మధ్య మనమంతా తరచూ వింటున్న హెచ్చరికలు ఇవి. ఇలాంటి వాటితో అప్రమత్తమవుతున్న చాలామంది బ్యాంకింగ్ విషయాల్లో ఎక్కువగా బ్యాంకింగ్ సిబ్బందిని ఆశ్రయిస్తున్నారు. అయితే కస్టమర్లకు నమ్మకమైన సేవలు అందించాల్సిన బ్యాంకింగ్ సిబ్బందే సైబర్ మోసగాళ్ల తరహాలో మారితే ఏం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి అనుభవమే మహిళలకు ఎదురైంది. ఎంతో నమ్మకంగా వ్యవహరించిన మహిళా బ్యాంక్ సీఈవో మహిళల అకౌంట్ నుంచి ఏకంగా కోట్లు రూపాయలు కాజేసేందుకు భారీ స్కెచ్ వేశాడు.నంద్యాల జిల్లా కోవెలకుంట్ల పట్టణంలో జనని పరస్పర సహకార పరపతి సంఘం పేరుతో ఏర్పాటు చేసిన జనని మహిళా బ్యాంకు బోర్డు తిప్పేసింది. ఆ సంస్థ సీఈవో వెంకటరమణ గత 20 రోజులుగా సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లడంతో డిపాజిటర్లు గగ్గోలు పెడుతున్నారు. పట్టణానికి చెందిన ప్రముఖ మహిళలు ఒక్కొక్కరు లక్షల్లో సొమ్మును ఆ పరపతి సంఘంలో డిపాజిట్ చేయడంతో ఆ డబ్బు తిరిగి వస్తుందో రాదోనని తీవ్ర ఆందోళన నెలకొంది. కొందరు మహిళలు సీఈవో స్వస్థలం కడపకు వెళ్లి అతని ఇంటి దగ్గర ఆరా తీయగా సీఈవో రమణ ఆచూకీ లేకపోవడంతో వారికి నిరాశ మిగిలింది.కోవెలకుంట్ల పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి సముద్రాల బాలసుబ్బయ్య ఈ సంస్థలో ఆరు లక్షల రూపాయలు డిపాజిట్ చేశారు. బాండ్లు మెచ్యూర్ కావడంతో అతనికి వడ్డీతో కలిపి సుమారు 7 లక్షల 40 వేలు రావాల్సి ఉంది. దీంతో జననీ బ్యాంకు సిబ్బంది బాల సుబ్బయ్యకు చెక్కు ఇచ్చారు. నగదు డ్రా చేసుకునేందుకు అతని సేవింగ్ ఖాతా ఉన్న బ్యాంకుకు వెళ్ళగా జననీ మహిళా బ్యాంక్ ఖాతాలో నగదు లేకపోవడంతో చెక్కు బౌన్స్ అయింది. మహిళా బ్యాంకు సీఈఓ వెంకటరమణ ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ చేసి ఉంది. 20 రోజులనుండి అందుబాటులో లేకపోవడంతో ఖాతాదారులుఆందోళనచెందుతున్నారు.ఇదిలావుంటే, కోయిలకుంట్ల పట్టణానికి చెందిన హరిప్రియ అనే మహిళను బ్యాంకు ట్రెజరర్‌గా నియమిస్తున్నానని చెప్పి నమ్మబలికి ఆమె నుండి 8 తులాల బంగారం, ఐదు లక్షల రూపాయల నగదు తీసుకున్నారు. బంగారం లాకర్‌లో ఉంచుతానని చెప్పి, అధిక వడ్డీ పేరుతో మోసం చేశాడని హరిప్రియ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మోసపోయిన ఖాతాదారులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారు. జననీ మ్యాక్స్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపక సీఈఓ వెంకటరమణ అందుబాటులో లేకపోవడంతో డిపాజిటర్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కోవెలకుంట్ల ఎస్సై మల్లికార్జున్ రెడ్డి బ్యాంకు సిబ్బందిని పోలీస్ స్టేషన్ పిలిపించి విచారించగా.. సీఈవో వెంకటరమణ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఎస్కేప్ అయ్యి వెళ్ళాడని బ్యాంకు సిబ్బంది అంటున్నారు. గత 20 రోజులుగా అందుబాటులో లేరని వారు పోలీసులకు తెలిపారు.బ్యాంకు సీఈఓ వెంకటరమణ మాటలు నమ్మి తాము సభ్యులుగా చేరామని కొంతమంది మహిళలు అంటున్నారు %౩% తమను చూసి పట్టణానికి చెందిన ఎందరో మహిళలు లక్షల్లో డిపాజిట్ చేశారని ఆ పరపతి సంఘం సెక్రటరీ పద్మావతి అంటున్నారు. మహిళలకు అధిక వడ్డీల ఆశ చూపించి భారీ మొత్తం రుణాలు ఇస్తామని డిపాజిట్లు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.కడప పట్టణానికి చెందిన వెంకటరమణ స్థానికంగా ఉన్న పరిచయాలను ఆసరాగా చేసుకుని నంద్యాల జిల్లాలో 5 బ్రాంచ్ ల ఏర్పాటు చేశాడు. కోయిలకుంట్ల తోపాటు చాగలమర్రి, బనగానపల్లె, నంద్యాల తదితర చోట్ల జననీ మాక్స్ లిమిటెడ్ సంస్థ పేరుతో జనని పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం కార్యాలయాలు తెరిచాడు. ఆ సంస్థల ద్వారా డిపాజిట్లపై రూపాయి వడ్డీ, ఆ డిపాజిట్ నగదుపై రుణం తీసుకుంటే రూ. ఒకటిన్నర చొప్పున వడ్డీ వసూలు చేస్తూ నాలుగు సంవత్సరాలు ఈ సంస్థను నిర్వహిస్తున్నాడు. ఇలా వేలాది మంది మహిళల నుండి సుమారు 2 కోట్ల మేరకు భారీ మొత్తం లో డిపాజిట్లు సేకరించినట్లు తెలుస్తోంది.ఈ సంస్థల్లో డబ్బు పొదుపు చేసిన డిపాజిటర్లు ఆ కార్యాలయం చుట్టూ తిరుగుతుండడంతో వారికి చెల్లించేందుకు నగదు అందుబాటులో లేకపోవడంతో ఆ సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. చివరికి డిపాజిటర్లు పోలీసులను ఆశ్రయించడంతో సీఈవో వెంకట రమణ డిపాజిటర్ల నగదు, బంగారం స్వాహా చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు వెంకటరమణ ఆచూకీ కోసం వేట ప్రారంభించారు.

# జడ్జ్ ఇంట్లో అగ్ని ప్రమాదం

**నమ్మకం సన్నగిల్లుతోంది!**
దిల్లీ హైకోర్ట్? న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్? వర్మ నివాసంలో లెక్కల్లో చూపని రూ.15 కోట్లు బయటపడినట్లు అలహాబాద్? హైకోర్ట్ బార్ అసోసియేషన్? తీర్మానంలో పేర్కొన్నారు. న్యాయమూర్తుల కొరత సహా తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనిల్ తివారీ చెప్పారు. ఫలితంగా కొత్త కేసులను విచారణ చేయలేకపోవటం వల్ల ప్రజల్లో న్యాయవ్యవస్థపై నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. అంత మాత్రాన అలహాబాద్ హైకోర్టు చెత్తకుండీ కాదన్నారు. తాము అవినీతిని అంగీకరించబోమని అనిల్ తివారీ స్పష్టం చేశారు.

**బదిలీ చేస్తే సమస్య తీరిపోతుందా?**
దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి ఇంట్లో లెక్కలు చూపని నగదు బయటపడటం చాలా పెద్ద విషయమని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. కేవలం న్యాయమూర్తిని బదిలీ చేయడంతో ఈ సమస్య సమసిపోదని స్పష్టంచేసింది. జస్టిస్ వర్మ ఇంట్లో దొరికిన నగదు ఎవరిదో తేల్చి, ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టాలని కాంగ్రెస్ సూచించింది.ఈ అంశంపై కేంద్రంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్- ఈడీ, సీబీఐ కంటే అగ్నిమాపక దళం మెరుగ్గా పనిచేసిందని వ్యంగ్యాస్త్రాలు సంధించింది. మరోవైపు కాంగ్రెస్ వ్యాఖ్యలపై స్పందించిన బీజేపీ న్యాయస్థానాల వ్యవహారాల్లో పార్టీలు జోక్యం చేసుకోకూడదని తెలిపింది. ఈ వ్యవహారంపై ఇప్పటికే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా చర్యలు తీసుకున్నారని బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర గుర్తుచేశారు.

**తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతోంది!**
దిల్లీ హైకోర్ట్ న్యాయమూర్తి ఇంట్లో పెద్ద మొత్తంలో నగదు దొరికినట్లు ఆరోపణలు ఉన్న నేపథ్యంలో సుప్రీంకోర్ట్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటన విషయంలో తప్పుడు సమాచారం, పుకార్లు (రూమర్స్?) వ్యాప్తి చెందుతున్నాయని పేర్కొంది.జస్టిస్ వర్మను అలహాబాద్? హైకోర్ట్?కు బదిలీ చేయాలనే ప్రతిపాదనకు, అంతర్గత విచారణ ప్రక్రియ రెండూ వేర్వేరు అని సుప్రీం కోర్ట్? స్పష్టం చేసింది. దిల్లీ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? డీ.కె. ఉపాధ్యాయ ఈ ఘటనకు సంబంధించిన ఆధారాలు సేకరించే అంతర్గత విచారణ ప్రక్రియ ప్రారంభించారని తెలిపింది. దానికి సంబంధించిన నివేదికను ఈ రోజే (శుక్రవారం) సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్? సంజీవ్? ఖన్నాకు సమర్పిస్తారని పేర్కొంది. ఆ నివేదిక పరిశీలన తరువాతనే, సుప్రీం కోర్ట్ అవసరమైన తదుపరి చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేసింది.

**డబ్బు దొరకలేదట!**
మరోవైపు దిల్లీ హైకోర్ట్ న్యాయమూర్తి ఇంట్లో మంటలు ఆర్పేందుకు వచ్చిన సిబ్బందింకి అసలు ఎలాంటి నగదు కనిపించలేదని దిల్లీ ఫైర్ సర్వీసెస్ చీఫ్? అతుల్? గార్గ్ చెప్పడం గమనార్హం.

**ఇదీ జరిగింది!**
దిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ బంగ్లాలో 14వ తేదీన అగ్నిప్రమాదం జరగింది. దీనితో మంటలు ఆర్పేందుకు వెళ్లిన సిబ్బందికి అనుకోకుండా అక్కడ భారీ ఎత్తున డబ్బు కనిపించింది. దీనిపై పై అధికారులకు సమాచారం ఇవ్వగా, అదంతా లెక్కల్లోకి రాని డబ్బు అని తెలిసింది. దీంతో సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా నేతృత్వంలోని కొలీజియం స్పందించి ఆయన్ను మరో హైకోర్టుకు బదిలీ చేసింది. ఈ ఘటన న్యాయవర్గాల్లో సంచలనం సృష్టించింది.

# ఏడుకొండలు వేంకటేశ్వరస్వామి సొంతం

వారు ముందుకొచ్చారని, అయితే ఏడుకొండలను ఆనుకొని ఎక్కడా అనుమతి లేదని చెప్పామని, దానిని వారు అంగీకరించారని సీఎం తెలిపారు.వ్యక్తిగత ప్రయోజనాలకు చోటు లేదని స్పష్టంగా చెప్పినట్లు వెల్లడించారు. వేంకటేశ్వరస్వామి ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. గత 5 సంవత్సరాలలో ఎన్నో దారుణాలు జరిగాయన్నారు. తిరుమల ప్రక్షాళన చేపడతామన్న మాట ప్రకారం చర్యలు తీసుకున్నామన్నారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి సొంతం**
తిరుమలకు రోజూ ఎంతోమంది భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది వితరణ ఇస్తున్నారని సీఎం చంద్రబాబు తెలిపారు. భక్తులకు ప్రసాదాలు వడ్డిస్తే వచ్చే తృప్తి వెలకట్టలేనిదన్న చంద్రబాబు, సమాజహితం కోసం అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు. బ్రహ్మోత్సవాలకు వస్తూ తిరుపతి స్విమ్స్‌లో ప్రాణదానం కార్యక్రమం ప్రారంభించానని గుర్తు చేసుకున్నారు. ఏడుకొండలు వెంకటేశ్వరస్వామి సొంతమని స్పష్టం చేశారు.మాధవసేవ పేరుతో కొత్త కార్యక్రమం: తాను ఎప్పుడూ ప్రజాహితం కోసమే పని చేస్తానని చెప్పారు. తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని చెప్పానని, చర్యలు తీసుకున్నామని తెలిపారు. తిరుమలలో పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని అన్నారు. వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపాడడమే లక్ష్యమని, తిరుమలలో హిందువులు మాత్రమే పని చేయాలని స్పష్టం చేశారు. టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలిచ్చామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువ ఉన్నచోట్ల ఆలయాలు నిర్మిస్తామన్న సీఎం, శ్రీవారి ఆలయాల నిర్మాణాలకు ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం తీసుకొస్తున్నట్లు వెల్లడించారు.ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరణ: మరోవైపు మీడియా సమావేశం అనంతరం పద్మావతి అతిథిగృహం నుంచి బయల్దేరుతూ ప్రజలను చూసి సీఎం చంద్రబాబు ఆగారు. వాహనం నుంచి దిగి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం హైదరాబాద్‌కు పయనమయ్యారు.

# వాహన తనిఖీలు చేపట్టిన బూర్గంపాడు పోలీసులు

**పాల్గొన్న సీఐ సతీష్, ఎస్ఐ రాజేష్.**

**టీ మీడియా,మార్చి 21,పినపాక ప్రతినిధి:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం బూర్గంపాడు లో పెండింగ్ చలానాలు డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు బూర్గంపాడు పోలీసులు. ఈ సందర్భంగా పాల్వంచ సిఐ సతీష్ మాట్లాడుతూ మీ వాహనాలకు పెండింగ్లో ఉన్న చలానాలు కట్టాలని అదేవిధంగా మందు తాగి డ్రైవ్ చేయొద్దని ఒకవేళ మందు తాగి డ్రైవింగ్ చేస్తే జరగరానిది, ఏదైనా జరిగితే, మీ కుటుంబ సభ్యులకు దిక్కెవరని, ఆలోచించి వాహనాలు నడపాలని, యువత వాహనాలు రాస్ డ్రైవింగ్ చేయవద్దు అని.
తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి మీ ద్విచక్ర వాహనాలకు కాగితాలన్నీ సక్రమంగా ఉండేలా చూసుకోవాలి, యువత మద్యానికి, బానిసలు కావద్దని మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని మంచి ఉద్యోగం తెచ్చుకొని మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయాలని యువతకు సందేశం ఇచ్చారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే వచ్చి రాని డ్రైవింగ్ తో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి కావున మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని తల్లిదండ్రులకు సూచించారు సిఐ సతీష్ ఈ కార్యక్రమంలో బూర్గంపాడు ఎస్ఐ రాజేష్ పోలీస్ సిబ్బంది సురేష్ వాహనదారులు పాల్గొన్నారు.

# ఉగాదికి 4.5 ఇందిరమ్మ ఇండ్లు

**టీ మీడియా,మార్చి 21,హైదరాబాద్:**




తెలంగాణ ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని తెలంగాణ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముందుకు సాగుతోంది. ఈ ఏడాది పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ గృహనిర్మాణ పథకాన్ని కొత్త ఒరవడితో పునరుద్ధరించింది సర్కార్. ప్రజాపాలనాలో పేదలకు ప్రాధాన్యం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకేతాలు ఇచ్చారు. ఈ స్కీమును ప్రతిష్టాత్మకం గా తీసుకున్న ప్రభుత్వం ఉగాది పర్వదినాన రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని నిర్ణయించింది. దీనికోసం కార్యాచరణ సిద్ధం చేసి బడ్జెట్ లో భారీ నిధులను కేటాయించింది. అందువల్ల ఈ స్కీము విషయంలో ప్రభుత్వం చాలా నిబద్ధతో ఉందనే సంకేతాలను ఇచ్చింది. 2025-26 ఆర్థిక సంవత్స రానికి రూ. 12,571 కోట్లు కేటాయించడతో ఈ స్కీము వేగం పుంజుకుంది. గత బడ్జెట్ లో రూ. 3,184 కోట్లు ఇచ్చిన ప్రభుత్వం, ఈ సారి రూ. 3,387కోట్లు అదనంగా కేటాయించి లబ్ధిదారుల్లో ఉత్సాహాన్ని నింపింది. అందువల్ల ప్రతి పక్షాలు చేస్తున్న విమర్శల కు చెప్ పెట్టినట్లవుతోందని విశ్లేషకులు అంచనా వస్తున్నారు.కేంద్రం సహకారం లేకపోయి నా వెనక్కి తగ్గేది లేదని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. ఎన్నికల కోడ్ అడ్డంకి తొలగడంతో ఇళ్ల నిర్మాణం ఊపందుకుం టుంది. ఇప్పటికే 72వేల మంది లబ్ధిదారులను ఎంపిక చేసి కొందరికి జనవరి 26న మంజూరు పత్రాలను అందజేశారు. మిగతావారికి త్వరలోనే ఇవ్వనున్నారు.